



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
జనవరి 19, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## మహా కుంభమేళా.. 'కొబ్బరి' ఆనంద హేల

పూజల సందర్భంగా నదికి అర్పించే కురిడీ కొబ్బరి కాయలు

కురిడీ కాయను నదులకు అర్పించడం ఉత్తరాది సంప్రదాయం

రికార్డు స్థాయిలో పెరిగిన కురిడీ కొబ్బరి ధర

గండేరా రకం వెయ్యి కాయలు రూ.20 వేలు

ఇప్పటివరకూ ఇదే అతి ఎక్కువ ధర

2016లో రూ.18 వేలు

2లో

## కూలదోయబోయి కూలబడ్డారు

మోదీపై రాహుల్ ధ్వజం



# డేటా సెంటర్లకు రాజధాని: సీఎం రేవంత్

హైదరాబాద్‌లో ఎస్టీ టెలిమీడియా క్యాంపస్ ఏర్పాటు కానుండటమే ఉదాహరణ: సీఎం రేవంత్

సింగపూర్ పర్యటన రెండో రోజున పలు సంస్థలు,ప్రభుత్వ ప్రతినిధులతో రాష్ట్ర బృందం భేటీలు



రూ.3,500 కోట్లతో ఎస్టీ టెలిమీడియా 'గ్లోబల్ డేటా సెంటర్' ఏర్పాటుకు ఒప్పందం

ముచ్చర్ల సమీపంలోని మీర్‌ఖాన్‌పేటలో స్థాపనకు నిర్ణయం

సింగపూర్ వాణిజ్య మంత్రితోనూ సీఎం రేవంత్ బృందం భేటీ

వివిధ రంగాల్లో భాగస్వామ్యం కావాలని ఆహ్వానం

సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటుకు నిర్ణయం

రాష్ట్రంలో సెమీకండక్టర్ల రంగ పరిశ్రమల ఏర్పాటుకు ఎస్ఎస్ఐఏ ఆసక్తి

హైదరాబాద్ త్వరలోనే డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుందని, సింగపూర్‌కు చెందిన ఎస్టీ టెలి మీడియా భారీ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకురావడం దీనిని చాటి చెబుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాలు, ప్రపంచస్థాయి అనుకూలతలు ఉన్నాయని చెప్పారు.

హైదరాబాద్: సింగపూర్ పర్యటనలో భాగంగా రెండో రోజు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఎస్టీ టెలి మీడియా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించింది. ఆ కంపెనీ ప్రతినిధులతో చర్చించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రూ.3,500 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ డేటా సెంటర్' ఏర్పాటుకు ఎస్టీ టెలి మీడియా ముందుకొచ్చింది. ముచ్చర్ల సమీపంలోని మీర్‌ఖాన్‌పేటలో ఏఐ ఆధారిత అత్యాధునిక డేటా సెంటర్ క్యాంపస్ స్థాపించేందుకు అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఒప్పంద పత్రాలపై రాష్ట్ర ప్రభుత్వం తరపున పరిశ్రమల శాఖ ముఖ్య కార్య దర్శి జయేశ్ రంజన్, ఎస్టీటీ గ్రూప్ ప్రెసిడెంట్, సీఈఓ బ్రూనో లోపెజ్ సంతకాలు చేశారు. భారతదేశంలోని అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకటిగా నిలిచే ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్ తెలంగాణలో ఏర్పాటు కానుండటం... ఇక్కడి మౌలిక సదుపాయాలు, ప్రపంచస్థాయి అనుకూలతలను చాటి చెప్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

2లో



## 1.65 కోట్ల ఎకరాల్లో డ్రోన్ల సర్వే పూర్తి

'స్వమిత్వ' కింద పూర్తి చేసిన మోదీ సర్కారు

65 లక్షలమందికి శాశ్వత భూహక్కు దఖలు

వారికి స్వమిత్వ కార్డులు పంపిణీ చేసిన ప్రధాని

న్యూఢిల్లీ: డ్రోన్లను ఉపయోగించి భూముల సర్వేలో మోదీ ప్రభుత్వం అద్భుతం చేసింది. రికార్డుస్థాయిలో గ్రామీణ ప్రాంతంలో 67 వేల చదరపు కిలోమీటర్ల (1.65 కోట్ల ఎకరాలు) భూముల సర్వేను పూర్తిచేసింది.

# సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయండి



సబ్‌ప్లాన్ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఎస్సీ, ఎస్టీ రైతుల ఆదాయాలు పెంచాలి

పట్టణాల్లో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి కల్పించాలి

హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలులో భాగంగా ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులను నూరు శాతం ఖర్చు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేటగిరీలవారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులు, చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెలా వెల్లడించాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.






## పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్

గుంటూరు: స్వచ్ఛత అన్నది జీవితంలో భాగం కావాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. 'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను



## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ: కిషన్‌రెడ్డి

మీడియాతో చిట్‌చాట్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని కేంద్ర మంత్రి, బీజేపీ



# కూలదోయబోయి కూలబడ్డారు

(మొదటి పేజీ తరువాయి)

పట్నా: వరుసగా రెండు సార్లు లోక్‌సభ ఎన్నికల్లో గెలిచామన్న విజయగర్వంతో రాజ్యాంగాన్నే కూలదోసే సాహసంచేసి, మూడోసారి మెజార్టీ తగ్గడంతో మళ్లీ రాజ్యాంగం వద్ద ప్రధాని మోదీ ప్రణమిల్లారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. శనివారం పట్నాలోని చరిత్రాత్మక సదాఖత్ ఆశ్రమం వద్ద గాందీజీ విగ్రహం వద్ద నివాళులర్పించాక పార్టీ కార్యకర్తలతో 'కార్యకర్తా సమ్మేళన్'తర్వాత 'సంవిధాన్ సురక్షా సమ్మేళన్'సభల్లో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాజ్యాంగ ప్రతిని చేతబట్టుకుని ప్రసంగించారు. "మూడో సా రి కూడా మెజారిటీతో గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టి ఉంటే ఈ రాజ్యాంగాన్ని కూలదోసేవారు. కానీ విపక్షాలు ఐక్యంగా పోరాడటంతో ఆయన కల లు కలగానే మిగిలిపోయాయి. 400పార్ నినాదాన్ని ఓటర్లు దారుణంగా తిరస్కరించడంతో మెజారిటీ తగ్గిపోయి మోదీ మళ్లీ రాజ్యాంగం వద్ద సాగిలపడ్డారు"అని రాహుల్ అన్నారు. దీంతో అక్కడున్నవాళ్లంతా గొల్లున నవ్వారు. 543 సీట్లున్న లోక్‌సభలో 400కుపైగా సీట్లొస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తామని పలువురు బీజేపీ నేతలు చేసిన ప్రకటనలు ఎన్‌డీఏ కూటమి భారీ విజయశాతాన్ని తగ్గించేసిన సంగతి తెల్సిందే. "బుద్ధుడు, అంబేద్కర్, నారాయణ గురు, మహాత్మా ఫూలేవంటి ఎందరో ప్రముఖుల ప్రగతిశీల భావనల నుంచే రాజ్యాంగం ఆవిర్భవించింది"అని రాహుల్ అన్నారు.

# 1.65 కోట్ల ఎకరాల్లో డ్రోన్ల సర్వే పూర్తి

దాదాపు రూ.132 లక్షల కోట్ల విలువైన భూసంబంధ వివాదాలను ఐదేళ్లలో పరిష్కరించింది. భూసర్వేను పూర్తిచేసుకున్న చోట 65 లక్షల మందికి శాశ్వత భూయాజమాన్య ధ్రువీకరణ (స్వమిత్వ) కార్డులను శనివారం ప్రధాని మోదీ పంపిణీ చేశారు. అనంతరం కొందరు లబ్ధిదారులతో వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పల్లె సీమల్లో ఆర్థిక జీవనం మెరుగుపడటానికీ, పేదరికం నుంచి బయటపడటానికి లబ్ధిదారులకు స్వమిత్వ కార్డులు ఉపకరిస్తాయని ఆయన తెలిపారు. సరైన లీగల్ పత్రాలతో సొంత ఆస్తిపై హక్కును కలిగి ఉండటం పేదరిక నిర్మూలనలో చాలా ముఖ్యమైన అంశంగా ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిందని తెలిపారు.గ్రామాల్లో ఉండే ఆస్తి డెడ్ కాపిటల్ అని, దానిని ఎవరూ దేనికోసమూ ఉపయోగించుకోలేరని, ప్రజల ఆదాయ స్థాయిని అది పెంచలేదని ఓ ప్రముఖ ఆర్థిక వేత్త అన్నారని, అది తప్పు అని నిరూపించాల్సిన సమయం వచ్చిందన్నారు. లక్షల కోట్ల విలువైన ఆస్తులను కలిగిఉన్నా, వాటిని ధ్రువీకరించే సరైన పత్రాలు లేకపోవడం గ్రామసీమలు ఎదుర్కొంటున్న పెద్ద సవాల్ అనీ, దానివల్ల రుణం ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదన్నారు. స్వమిత్వ కార్డులను ఉపయోగించి బ్యాంకు నుంచి రుణం తీసుకోవచ్చునని, ఆ డబ్బులతో కొత్తగా వ్యాపారాలు మొదలుపెట్టవచ్చునని మోదీ సూచించారు. కాగా, ఇవే వివరాలతో కేంద్ర పంచాయతీరాజ్ విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. స్వమిత్వ పథకం కింద ఇప్పటివరకు 3.17 లక్షల గ్రామాల (92శాతం) పరిధిలో సర్వే పనులు పూర్తిచేశామని పేర్కొంది. మొత్తం 3.44 లక్షల గ్రామాలను ఈ పథకంలోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని 2026నాటికి చేరుకుంటామని పేర్కొంది. పది రాష్ట్రాల పరిధిలో కార్డుల పంపిణీ జరిగినట్టు వివరించింది. కాగా, స్వమిత్వ కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం 2020 ఏప్రిల్‌లో ప్రారంభించింది.

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి



పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు' అని పవన్ అన్నారు.


# అమిత్ షాకు చంద్రబాబు విందు

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. అమిత్‌షా శనివారం రాత్రి 8.20 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా చంద్రబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ ఆయనకు చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. విందు అనంతరం అమిత్ షాతో వారిద్దరూ సమావేశముయ్యారు. ఈ విందు సమావేశంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాయుసువర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్, నారా లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమిత్ షా విజయవాడలోని ఓ హోటల్‌లో బస చేశారు.

**విమానాశ్రయంలో అమిత్‌షాకు ఘనస్వాగతం**

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శనివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం)లో రాష్ట్ర నేతలు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కె. అచ్చన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, నారా లోకేశ్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, డోలా బాల వీరాంజనేయులు స్వామి, నాదెండ్ల మనోహర్, వాసంశెట్టి సుభాష్, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్, సీఎం రమేష్, ప్రభుత్వ విప్



యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎన్టీఆర్‌ఎఫ్ డీజీ పీయూష్ ఆనంద్, ఐజీ నరేంద్రసింగ్, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# డేటా సెంటర్లకు రాజధాని: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగాల్లో వస్తున్న మార్పుల్లో హైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఇక తెలంగాణలో మౌలిక వసతులు, ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు ఆవిష్కరణలను ప్రోత్సహించేలా ఉన్నాయని ఎస్టీ టెలిమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, సీఈవో బ్రూనో లోపెజ్ ప్రశంసించారు.

**భారీగా విస్తరణ దిశగా..**

ఇప్పటికే హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్‌ను నిర్వహిస్తున్న ఎస్టీ టెలీమీడియా కొత్త క్యాంపస్ ఏర్పాటుతో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. వంద మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటయ్యే కొత్త క్యాంపస్ సామర్థ్యాన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పెంచనుంది. వచ్చే పదేళ్లలో భారత్‌లో తమ డేటా సెంటర్లను ఒక గిగావాట్ సామర్థ్యానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తంగా వచ్చే పదేళ్లలో ఎస్టీ టెలీమీడియా సుమారు 3.2 బిలియన్ డాలర్లను (సుమారు రూ.27 వేల కోట్లు) పెట్టుబడిగా పెడుతుందని అంచనా వేస్తున్నారు. సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హెయిన్‌తో సీఎం నేతృత్వంలోని ప్రతినిధి బృందం శనివారం భేటీ అయింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై చర్చించారు. నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో.. తెలంగాణ, సింగపూర్ ప్రభుత్వాలు కలసి పనిచేసేందుకు ఉన్న అనుకూలతలను సీఎం రేవంత్ వివరించారు. తెలంగాణలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దీనిపై సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హెయిన్ స్పందిస్తూ.. వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యంపై అందిన ఆహ్వానాన్ని పరిశీలిస్తామని, తెలంగాణకు తగిన సహకారం అందిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, నీటి వనరుల నిర్వహణ, సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై ఆసక్తి చూపడంతోపాటు పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలసి పనిచేసేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు, వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవడంపై చర్చించారు.

సింగపూర్ పర్యటనలో భాగంగా శనివారం సింగపూర్ సెమీకండక్టర్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. తెలంగాణలో సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడికి అనుకూల వాతావరణం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పెట్టుబడిదారులకు అందించే సహకారం, ప్రోత్సాహకాలు, ఇతర అనుకూలతలను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ కీలక కేంద్రంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన ఎస్ఎస్ఐఏ ప్రతినిధులు... సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడులపై ఆసక్తి చూపారు. ఈ ఏడాది చివరిలో తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శిస్తుందని ప్రకటించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎస్ఐఏ చైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ చైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సీఎస్ చుహ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడికి ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక వసతులు, విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయని ఈ భేటీ అనంతరం ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయండి

(మొదటి పేజీ తరువాయి)



సబ్‌ప్లాన్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో ఈ నెల 23న నిర్వహించబోయే సమావేశానికి హాజరు కావాలని శాఖాధిపతులను ఆదేశించారు. బడ్జెటేతర నిధుల వ్యయంలోనూ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషాలో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అనే సంపూర్ణ సమాచారం అందించాలని సూచించారు. సబ్‌ప్లాన్ అమలుకు సంబంధించి గత ఎనిమిదేళ్లలో క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసి సెస్ రూపొందించిన నివేదికపై ఈ సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అటవీ భూముల్లో వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్తు వినియోగించాలని భట్టి విక్రమార్క సూచించారు. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాణిజ్య పంటలతోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పంటలతో ఆదివాసీ, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని పేర్కొన్నారు. మూసీ పునర్జీవనం పథకంలో నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి, వారికి వడ్డీ లేని రుణాలు అందించాలని సూచించారు. స్వయం ఉపాధి కింద పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సీనియర్ ఐఏఎస్ అధికారులు వికాస్ రాజ్, దాన కిషోర్, ఎన్.శ్రీధర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళా.. 'కొబ్బరి' ఆనంద హేల

(మొదటి పేజీ తరువాయి)

అమలాపురం: ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ప్రజలు తరలివస్తున్న మహా కుంభమేళా గోదావరి జిల్లాల్లోని కొబ్బరి మార్కెట్‌కు పెద్ద వరమే అయింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కేంద్రంగా జరుగుతున్న ఈ మహా కుంభమేళాకు వస్తున్న భక్తులు నదీ మాతకు అర్పించేందుకు కురిడీ కొబ్బరిని విరివిగా వినియోగిస్తుండడయితో దీనికి డిమాండ్ పెరిగి ధర రికార్డు స్థాయిలో పెరిగింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఉత్పత్తయ్యే కురిడీ కొబ్బరి ఉత్తరాది రాష్ట్రాలకూ ఎగుమతి అవుతుంది. మహా కుంభమేళా కారణంగా ఎగుముతులు విపరీతంగా పెరిగాయి. దీంతో ఇప్పటివరకు అంతంతమాత్రంగా ఉన్న ఈ కురిడీ రకం ధర అనూహ్యంగా పెరిగింది. కొబ్బరి మార్కెట్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌లో కురిడీ కొబ్బరి వెయ్యి కాయల ధర రూ.17 వేల నుంచి రూ.20 వేల వరకూ ఉంది. పాతకాయలో గండేరా రకం వెయ్యి కాయల ధర రూ.20 వేలు వరకు పలుకుతోంది. దీనిలో గటగట రకం రూ.17,500 వరకూ ఉండగా, కొత్త కాయలో గండేరా రకం రూ.19 వేలు, గటగటా రకం రూ.16 వేలుగా ఉంది. కురిడీ కొబ్బరి మార్కెట్ చరిత్రలో గండేరా రకం వెయ్యి కాయలకు రూ.20 వేల ధర పలకడం ఇదే తొలిసారి. 2016లో వచ్చిన రూ.18 వేలు మాత్రమే ఇప్పటి వరకూ గరిష్ట ధరగా ఉంది. ఈ రికార్డుకు ఇప్పుడు బ్రేక్ పడింది.ఉత్తరాది రాష్ట్రాల్లో నదీమ తల్లికి భక్తులు నేరుగా కొబ్బరి కాయలు అర్పిస్తూ ఉంటారు. ఇప్పుడు మహాకుంభమేళా కారణంగా కురిడీ కొబ్బరికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు కురిడీ కొబ్బరి అధికంగా తయారయ్యే తమిళనాడు, కేరళలో సైతం దీని లభ్యత తగ్గింది. ఈ రెండు కారణాలతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి కురిడీ ఎగుమతి పెరిగింది. రోజుకు రూ.8 లక్షలు విలువ చేసే కురిడీ కొబ్బరి 20కి పైగా లారీల్లో ఎగుమతి అవుతోందని అంచనా. సాధారణ రోజుల్లో జరిగే ఎగుమతులకు కుంభమేళా ఎగుమతులు కూడా తోడవడం కురిడీ ధర పెరుగుదలకు కారణమైందని మార్కెట్‌వర్గాలు చెబుతున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ: కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పదకొండేళ్లుగా రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు కేంద్రం నేరుగా నిధులు విడుదల చేసిందని, ఈ దృష్ట్యా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఏ పార్టీతోనూ తమకు పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా ఉండే కులసంఘాలు, ఇతర సంస్థలతో కలసి పనిచేస్తామన్నారు. శనివారం కిషన్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసిన విషయాన్ని ప్రజలకు వివరిస్తామని చెప్పారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డిని నియమించే అవకాశముందని వస్తున్న వార్తలపై స్పందించాలని విలేకరులు కోరినపుడు.. కేంద్ర మంత్రిగా ప్రజలకు, తన శాఖలో పనిచేస్తున్న వారికి సేవ చేయాలని అనుకుంటున్నానని ఆయన బదులిచ్చారు. తన బొగ్గు, గనుల శాఖ పరిధిలో 6 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వారికి రూ.కోటి బీమా పథకాన్ని త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించే అవకాశం ఉందనే ప్రశ్నకు కిషన్‌రెడ్డి బదులిస్తూ.. 'బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అయ్యే వారికి ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉండాలని నిబంధన లేదు. బీజేపీ అధ్యక్ష పదవికి రెండు సార్లు క్రియాశీల సభ్యుడు అయి ఉండాలి. అయితే ఈటల రాజేందర్ ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచారు. ఆ నిబంధన ఆయనకు వర్తించదు. బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను నేతల ఏకాభిప్రాయంతో ఎంపిక చేస్తారు. నామినేషన్ పద్ధతిలో వారం తర్వాత కొత్త అధ్యక్షుడిని ప్రకటిస్తారు'అని తెలిపారు. మూడు ఎమ్మెల్సీ సీట్లకు జరగనున్న ఎన్నికల్లో అన్నింటిలోనూ గెలుస్తామనే నమ్మకం తమకుందన్నారు. 'రాష్ట్రంలో పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయంటున్నారు కదా'అన్న ప్రశ్నకు.. ఎన్నికలు ఉంటాయంటున్న కేటీఆర్, సుప్రీంకోర్టు జడ్జి కూడా అయినట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు. సినీహీరో చిరంజీవి బీజేపీలో చేరతారా? అన్న ప్రశ్నకు.. 'నా ఆహ్వానం మేరకు ఇటీవల ఆయన ఢిల్లీకి వచ్చారు, అనేక మంది సినీ ప్రముఖులకు బీజేపీతో స్నేహ సంబంధాలు ఉన్నాయి. కొందరు పార్టీలో చేరారు. మంత్రులు అయ్యారు. కొందరు పార్టీకి ప్రచారం చేశారు. ఇకపై ఏవైనా ఫంక్షన్లకు నేను పిలిస్తే వస్తారంటే నాగార్జున, వెంకటేశ్, ఇతర హీరోలను కూడా పిలుస్తాను'అని కిషన్‌రెడ్డి బదులిచ్చారు. 'బీజేపీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు, ఉచితాల (ఫ్రీ బీస్)కు వ్యతిరేకం కాదు. ఉచితాలు వద్దు అని బీజేపీ ఎక్కడా చెప్పలేదు. రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని హామీలివ్వాలి'అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలు

### పరిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి18 : చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా దుస్తుల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ..చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచుతున్నటువంటి పారిశుద్ధ కార్మికులకు నా జన్మదినం సందర్భంగా దుస్తులు పంచడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ఇప్పటికే చౌటుప్పల్ మున్సిపాలిటీని చాలా అభివృద్ధి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,కమిషనర్ నర్సిరెడ్డి రెడ్డి, కౌన్సిలర్లు, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేష్ ,అంతటి విజయ,పోలోజు వనజ,కాసర్ల మంజుల,దండ హిమబిందు, బోడిగే అరుణ తాడూరి శిరీష,సంద గళ్ళ విజయ,ఉబ్బు వరమ్మ,గొపగోని లక్ష్మణ్ గౌడ్, కామి శెట్టి శైలజ,ఎండి బాబా షరీఫ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, చెరుకు లింగస్వామి, చౌటుప్పల్ పుర ప్రముఖులు, పారిశుద్ధ కార్మికులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ పరిశ్రమ గనుల విస్తరణకు ఓకే...

# ఉపాధి, అభివృద్ధి విస్మరిస్తే పోరాటమే

**అదానీ(పెన్నా) సిమెంట్స్ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికుల వెల్లడి**

**స్థానికులకు ఉద్యోగాలివ్వాల్సిందే... ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**లిభారీ పోలీస్ బందోబస్తు నడుమ ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ**







మిర్యాలగూడ, జనవరి 18:- (వార్తమిర్రర్) : సిమెంటు పరిశ్రమ గనుల విస్తరణకు తామంతా మద్దతిస్తామని గతంలో లాగా పరిసర గ్రామాల అభివృద్ధి, ఉపాధి కల్పనలో మాట తప్పితే మాత్రం తామంతా ఉద్యమించేందుకు సిద్ధమంటూ (పెన్నా) అదానీ సిమెంట్ పరిశ్రమ వద్ద శనివారం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. దామరచర్ల మండలం గణేష్ పహాడ్ వద్ద 2001లో చాణిక్య సిమెంట్ పేరిట ఏర్పాటైన పరిశ్రమను పెన్నా గ్రూప్ కొనుగోలు చేసి పెన్నా సిమెంట్స్ గా మార్పు చేసింది. ఇటీవల ఈ కర్మగారాన్ని ఆదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. నల్లగొండ సూర్యపేట జిల్లాలలో విస్తరించి ప్రస్తుతం ఉన్న గనులకు అదనంగా మరో 304 హెక్టార్ల లో సున్నపురాయి వెలికి తీసేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో రెండు జిల్లాల అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, పి.రాంబాబు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. గణేష్ పహాడ్, శూన్యపహాడ్, మహంకాళిగూడెం, జాన్ పహాడ్, కల్మేటతండా తదితర గ్రామాల నాయకులు ప్రజలు, పర్యావరణ వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్థానికుల తరపున ముందుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యానికి స్థానిక సమస్యలను ఎకరవు పెట్టారు. అభివృద్ధికి ఉపాధి కల్పనకు కచ్చితంగా సహకరించాల్సిందని అంటూ డిమాండ్ చేశారు. అదానీ సిమెంట్ ఫ్యాక్టరీని టేక్ ఓవర్ చేయటం, గనుల విస్తరణ చేపట్టడం ఆమోదయోగ్యమైనప్పటికీ, మొట్టమొదట కర్మాగారం ఏర్పాటు చేసిన సందర్భంలో ఇచ్చిన హామీలే ఇంతవరకు నెరవేర్చలేదని, స్థానికులకు అరకొర ఉద్యోగాలతో సరిపెట్టారని, సరైన వేతనం, సదుపాయాలు కల్పించడంలో గత యాజమాన్యాలు విఫలమయ్యాయన్నారు. ప్రస్తుతం ఉన్న స్థానిక ఉద్యోగులను కూడా ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తారని సమాచారం ఉందని అలా చేస్తే ఊరుకోబోమని, నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రతిసారి కల్లబొల్లి మాటలు చెప్పే యాజమాన్యం, ఆ పైన వాటిని నెరవేర్చకపోగా, కర్మాగార పరిసరాలలోకి ఎవరిని అనుమతించే పరిస్థితి ఉండదని ఆరోపించారు. సిఎస్ఆర్ నిధులు పరిసర గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయకుండా గత ప్రభుత్వం మాటలు విని ఇతర ప్రాంతాలలో నిధులు ఖర్చు చేశారని ఆరోపించారు. గత యాజమాన్యాల్లా కాకుండా పరిసర గ్రామాల అభివృద్ధిలో, స్థానికుల ఉపాధి కల్పనలో అదానీ యజమాన్యమైన చొరవ చూపాలని ఘంటాపథంగా తెలిపారు. గతంలో లాగే మాట తప్పితే ఉద్యమిస్తామని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యావరణవేత్తలు, స్వచ్ఛంద సంస్థలలో ఒకరిద్దరు మినహా విస్తరణకు అనుకూలంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం దాదాపు 330 లిఖిత పూర్వక ఫిర్యాధులు అందజేశారు. ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుబ్బులక్ష్మణన్ మాట్లాడుతూ పరిసర గ్రామాల అభివృద్ధికి పూర్తిస్థాయి లో సహకరిస్తామని హామీ ఇచ్చారు. లగచర్ల సంఘటన దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ రెండు సార్లు వాయిదా పడ్డ ప్రజాభిప్రాయ సేకరణ మరోసారి అలా జరగకుండా రెండు జిల్లాల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళన చేస్తారన్న అనుమానం ఉన్న వారిని ముందస్తు అరెస్టులు చేశారు. పరిసర గ్రామాలలో భారీగా పోలీసులు మోహరించారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఈ ఈ విజయలక్ష్మి, పలు గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి...కొమ్ము శేఖర్ మాదిగ

సికింద్రాబాద్ ,వార్త మిర్రర్ జనవరి 18 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పైన భౌతికంగా, వ్యక్తిగతంగా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడిన మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఎంఎస్ఎఫ్,ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ గారి పైన భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని ప్రజలను రెచ్చగొడుతూ సంఘ విద్రోహ శక్తులలాగా మాల మహానాడు నాయకుడు మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారిని ఈ దేశం నుండి బహిష్కరించాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తులను, మేధావులను, ప్రజాస్వామ్య వాదులను తప్పుబడుతూ మాట్లాడడంపై చట్టపరమైన కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులను కోరడం జరిగింది.ఇలాంటి వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం,పోలీసులు చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇలా రెచ్చగొడుతూ ఉన్మాదంతో మాట్లాడే వారిని సభ్య సమాజం గమనిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో.. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర



ఉపాధ్యక్షులు రామరపు శ్రీనివాస్ మాదిగ, అజిత్ కళ్యాణ్ వాల్మీకి, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నాపాల శ్రీనివాస్ మాదిగ,ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ, జమ్మిశేడు మహేష్ మాదిగ,అనీల్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



### కళ్యాణ మంటపం నిర్మాణానికి నిధులు

# మంజూరు చేయాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 18 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున కళ్యాణ మంటపానికి అదనపు పనుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి వినతిపత్రం అందజేశారు..సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మరి పెల్లి లక్ష్మణ్ గౌడ్, క్యాషియర్ అనుపురం రాజా రమేష్ గౌడ్, సంఘ సభ్యులు నాయిని దేవయ్య, నాయిని అంజయ్య , మరిపెల్లి శ్రీనివాస్, నీరేళ్ళ గంగాధర్, మరిపెల్లి శ్రీనివాస్, పోతవేణి సత్యనారాయణ, జవ్వాజి నరసయ్య, నాయిని శ్రీనివాస్ జవ్వాజి సాయి చందు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ వైద్యులు సమయ పాలన పాటిస్తూ రోగులకు వైద్య సేవలు అందించాలి

మిర్యాలగూడ జనవరి 18:-(వార్తమిర్రర్) : వైద్యులు సమయ పాలన పాటిస్తూ ఆస్పత్రికి వచ్చే వారికి సకాలం లో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏ భవనంలో డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులు, ఎంఎల్హెచ్పి లు, సూపర్వైజర్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన ఎంసిహెచ్, ఇమ్యూనిజెషన్, ఎన్సిడి, సిడిఆర్, క్షయ ప్రోగ్రాం లపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మిర్యాలగూడ ఉప వైద్యాధికారి Dr గీతావాణి, దేవరకొండ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి, డాక్టర్ వేణుగోపాల్ , డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ కృష్ణ కుమారి, డాక్టర్ అరుంధతి, డాక్టర్ పద్మ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్ పేద రైతు కోసం చేసే కొంగ జపాలను రైతులు నమ్మరు

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీంభరత్**



శంకర్‌పల్లి, జనవరి: 18: (వార్త మిర్రర్) : పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కనీసం రైతు పేరు ఉచ్ఛరించడం నామోషీగా భావించిన హైటెక్ కేటీఆర్, ఇప్పుడు రైతుల కోసం దీక్షలు చెయ్యడం సిగ్గు చేటని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి భీమ్ భరత్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన రైతు ఆత్మహత్యల పై ప్రజలకు బేషరతుగా కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. రైతుబంధు పేరుతో బలిసిన భూస్వాములకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రజాధనం దోచి పెట్టినప్పుడు నోరు మెదపని కేటీఆర్, తన అవినీతి బట్ట బయలు కావడంతో ప్రజల దృష్టి మళ్లించడానికి తనకు ఏ మాత్రం అవగాహన లేని, రైతు సమస్యల పై ధర్నాలు, రాస్తా రోకోలు చేయడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తన బినామీలైన రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం పెద రైతులను భయభ్రాంతులను చేసి, చేవెళ్లతో సహా తెలంగాణ రాష్ట్రం అంతటా సాగు భూములు దోచుకున్న కేటీఆర్ లాంటి రైతు ద్రోహులు, అందుకు సహకరించి, ఆ దోపిడీలో భాగ స్వాములుగా మారిన నాయకులంతా చేవెళ్ల గడ్డ శాబాద్ లో దొంగ దీక్షలు చేస్తున్న భూ దోపిడీ దారులైన నాయకులు ముందుగా వారు పేద రైతులను బెదిరించి దోచుకున్న భూములను స్వచ్ఛందంగా పేదలకి తిరిగి ఇచ్చి వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే రైతులు తిరగబడతారని హితవు పలికారు.



## ఖైరతాబాద్ నియోజకవర్గం దత్తనగర్‌లో కనీస వసతులు కరువు

**ముఖ్యమంత్రి ఒకప్పుడు నివాసం ఉన్న బస్తీలోనే పేరుకుపోయిన సమస్యలు**

**బీసీ రాజ్యాధికార సమితి బస్తీబాట కార్యక్రమంలో బయటపడ్డ నిజాలు**

**పేదలమనే మాపై ఈ వివక్షనా ?**

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : మా సమస్యలను పరిష్కారం చేయకపోతే తిరగబడతాం.రోడ్లపై ధర్నాలకు దిగుతాం. మేము కట్టే టాక్స్ లతో,మేము ఇచ్చే ఓటుతో అధికారంలో కొనసాగుతున్న నాయకులు, ప్రభుత్వాలు పేదోళ్ల స్థావరాలనే ఏకైక కారణంతో అనేక సమస్యలు ఉన్న ఖైరతాబాద్ నియోజక వర్గంలోని దత్త నగర్ బస్తీని నిర్లక్ష్యం చేయడం దారుణమని బస్తీ వాసులు ముక్తకంఠంతో నినాదించారు. అవసరమైతే రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజెప్పడానికి సైతం వెనుకాడమని తేల్చి చెప్పారు. బిసి రాజ్యాధికార సమితి హైదరాబాద్ నగరంలో వరుసగా నిర్వహిస్తున్న బస్తీబాట కార్యక్రమంలో భాగంగా 91వ డివిజన్ పరిధిలోని దత్త నగర్ లో బస్తీబాట నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాస సురేష్ బస్తీ అంతా కలియతిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలోనే డ్రైనేజీ సమస్యను,మూసి నాలా నుండి బస్తీలోకి మురుగునీరు ప్రవహిస్తున్న విషయాన్ని , వీధి లైట్ల సమస్యను, శిథిలావస్థలో ఉన్న ఎల్లమ్మ గుడి సమస్యను, నీల్ల చేతిపంపు రావటం లేదని, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందటం లేదని ఆధారు, రేషను కార్డు లను సరైన పేపర్లు లేవని అర్హులైన వారికి కూడా అందటం లేదని స్థానికులు సమస్యలను దాసు సురేశ్ కు తెలియజేశారు. తదనంతరం స్థానిక డిప్యూటీ కమిషనర్ కి బస్తిబాటలో భాగంగా ఫోన్ చేసి సమస్యలను దాసు సురేష్ వివరించారు. ఒకప్పుడు ముఖ్యమంత్రి స్వయంగా నివసించిన దత్త నగర్ పై అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు..అట్టడుగు బలహీన వర్గాలు నివసిస్తున్నారనే నెపంతో నిర్లక్ష్యం కొనసాగించటం సరైనది కాదని దాసు సురేష్ అన్నారు. ప్రజలు అధికారులకు సమస్యలు తెలియజేస్తేనే స్పందించడం కాకుండా ముందస్తుగా ప్రతి బస్తీలో అధికారులతో సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేయాలని, పేరుకుపోతున్న సమస్యలను పరిష్కరించాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు. సమస్యలన్నీ సత్వరమే పరిష్కారం చేస్తామని డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్ హామీ ఇచ్చారు. హైదరాబాదులోని అన్ని జోన్లు, సర్కిల్, డివిజన్లో బస్తీబాటను నిర్వహిస్తూ బస్తీ వాసుల సమస్యలు పరిష్కరిస్తూనే ఉంటామని, పేద ప్రజలు తమ సమస్యలను బాగ్ లింగంపల్లిలో బీసీ రాజ్యాధికార సమితి కార్యాలయానికి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు పద్మావతి,భారత మురళీధర్ ,ప్యారసాని దుర్గేష్, మాడబోయిన రాధిక, , తాళ్ల భాగ్యలక్ష్మి,గోషికే స్వప్న , అచ్చ నాగమణి బబ్లు మరియు బస్తీ వాసులు అశ్విన్ ,డి రఘు,రాజు,చింటూ, రవి తదితరులు పాల్గొన్నారు.

# మామిడి ఫలరాజుపై మంచు పంజా!

- నీరుగారుతున్న మామిడి రైతుల ఆశలు.. వాతావరణ మార్పులతో విరబూయని పూత
- చలి వల్ల ఆలస్యమవుతున్న వైనం.. దిగుబడిపై పడనున్న ప్రభావం
- ఆందోళనలో రైతన్నలు.. జగిత్యాల జిల్లాలో వేల ఎకరాల్లో మామిడి తోటలు



వార్త మిర్రర్ రాయికల్(తిరుమల శంకర్) జనవరి 18 : మామిడి రైతుకు దిగుబడి దిగులు పట్టుకుంది. వాతావరణంలో మార్పుల కారణంగా ఈ ఏడాది మామిడి పూత ఆలస్యమవుతోంది. జనవరి మాసం ప్రారంభమై పక్షం రోజులైనా ఆశించిన మేర పూత రాలేదు. ఏటా డిసెంబర్ చివరికల్లా మామిడిచెట్లు పూతతో నిండి కళకళలాడేవి. ఈసారి చలి తీవ్రత, పొగమంచు ప్రభావంతో ఆ పరిస్థితి కనిపించకపోవడంతో ఎన్నో ఆశలతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పైన కనపడుతున్న మామిడి తోట రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామానికి చెందిన రైతు శంకర్ ది ఎలాగైనా ఈసారి మంచి దిగుబడులు సాధించాలని పైరు చీడ పీడల బారిన పడకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాడు. వేలాది రూపాయలు పెట్టి ఎప్పటికప్పుడు మందులు పిచికారీ చేశాడు. చివరకు చలి తీవ్రత, పొగమంచు ఆశలపై నీళ్లు చల్లాయి. ఇప్పటి వరకు చెట్లకు సరియైయినా పూత పూయలేదు.

రాయికల్ (అగ్రికల్చర్): ఈసారి వ్యవసాయం రైతులకు కలిసి రాలేదు. తొలుత అధిక వర్షాలు, తర్వాత వర్షాభావంతో ఖరీఫ్ నిరాశకు గురిచేస్తే, వరుస తుఫానులు రబీ ఆశలను దెబ్బతీశాయి. ఈ క్రమంలో కొందరు రైతులు మామిడి తోటలపై నమ్మకం పెంచుకుంటే ప్రస్తుతం నెలకొన్న చలి తీవ్రత ప్రతికూలంగా మారింది. మామిడి తోటలు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో జగిత్యాల జిల్లా కూడా ఒకటి. ఈ జిల్లాలో మామడి తోటలు భారీగానే ఉన్నాయి. మామిడితోటలకు పెట్టింది పేరు రాయికల్ , జగిత్యాల, సారంగాపూర్ మండలాలు అలాగే ధర్మపురి, గొల్లపల్లి, మల్యాల్, కోరుట్ల, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్ తదితర మండలాల్లో భారీగా మామడి తోటలున్నాయి. దీనికి తోడు గత ప్రభుత్వ ప్రోత్సాహంతో 2019 నుంచి 2024 వరకు జగిత్యాల జిల్లాలో మామిడి తోటలు విస్తారంగా అభివృద్ధి చెందాయి. ఒకవైపు ఉపాధి నిధులతో 100 శాతం సబ్సిడీ ఇస్తుండటం, మరోవైపు ఉద్యాన శాఖ ఆకర్షనీయమైన రాయితీల వల్ల మామిడితోటలు పెరిగాయి.

### జగిత్యాల జిల్లాలో విభిన్న పరిస్థితి

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో మామిడి పూత కొంత కనిపిస్తుండగా.. తూర్పు ప్రాంతంలో ఇంకా పట్టే దశలోనే ఉంది. ఈభిన్న పరిస్థితికి వాతావరణంలో మార్పే కారణంగా కనిపిస్తోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా జిల్లాలో చలి వాతావరణం నెలకొంది. ఉష్ణోగ్రతలు 10-11 డిగ్రీలకు పడిపోయాయి. ఈ వాతావరణం మామిడికి ఇబ్బందికరంగా మారింది. చల్లని వాతావరణం ఉంటే తోటల్లో కొత్త చిగుళ్లు వస్తాయి. నేడు పలు ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉంది. ఈ కారణంగా మామిడిలో కొత్త చిగుళ్లు కనిపిస్తున్నాయి. రాయికల్, కుమ్మరి పెల్లి, అయోధ్య, కిష్టంపేట అల్లీపూర్ ప్రాంతాల్లో 50 శాతం వరకు మామిడి పూత వచ్చింది. మామూలుగా అయితే జనవరి మొదటి పక్షంలోపు అన్ని ప్రాంతాల్లోని మామిడిలో 80 శాతంపైగా పూత రావాలి. వాతావరణం చల్లగా ఉండటం, పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉండటం ద్వారా పలు ప్రాంతాల్లో పూత ఆలస్యమవుతోంది. ఒకతోటలో 100 చెట్లు ఉంటే ఇందులో 35-40 శాతం చెట్లు పూతకు వచ్చాయి. మిగిలిన చెట్లలో పూత ఆలస్యమవుతోంది. జనవరి రెండవ పక్షం గడుస్తున్నా ఆశించిన మేర పూత పట్టకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు చలి తీవ్రత వల్ల తేనెమంచు, పురుగుల బెడద పెరుగుతోంది. ఇది మామిడి రైతులను నిరాశకు గురి చేస్తోంది.

### వచ్చిన పూత నిలిచేనా...

కొన్ని ప్రాంతాల్లో పూత ఆశాజనకంగా వచ్చినప్పటికీ నిలిస్తేనే కాపు బాగుంటుంది. సంక్రాంతి తర్వాత ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు పూత పిందె రాలిపోతుంది. 2022-23, 2023-24 సంవత్సరాల్లో ఆరంభంలో పూత బాగానే వచ్చినప్పటికి తర్వాత ఎండల ప్రభావంతో 60 శాతంపైగా రాలిపోయింది. ఈ సారి కొన్ని ప్రాంతాల్లో పూత విశేషంగా వచ్చినప్పటికి ఎంత వరకు నిలిచి కాపుగా మారుతుందనేది ప్రశ్నార్థకం.

జగిత్యాల జిల్లాలో వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. ఇప్పటి వరకు 40 శాతం తోటల్లో 50 శాతంపైగా పూత వచ్చింది. 50 శాతం తోటల్లో 30 శాతం వరకే పూత వచ్చింది. 10 శాతం తోటల్లో ఇంకా పూత రాలేదు. పూత రావడంలో హెచ్చు తగ్గులుండటానికి వాతావరణ పరిస్థితులే కారణమని ఉద్యాన అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి చెందిన మామిడిలో బేనిసా చెట్లు ఒక ఏడాది బాగా కాపు ఇస్తే... మరుసటి ఏడాది కాపునకు రావు. మామిడిలో చాల వరకు పూత రాకపోవడానికి ఇది కూడా ఒక కారణమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే పూతను బట్టి మామడి కొనుగోలు యత్నాలు జరుగుతాయి. పూత బాగా నిలిస్తే ఎకరాకు 7-8 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఈ సారి వాతావరణం ప్రతికూలతతో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

(తిరుమల శంకర్ వార్త మిర్రర్ రాయికల్ రిపోర్టర్)

### గతేడాది పూత బాగుండేది

నాకు రెండు ఎకరాల్లో మామిడి తోట ఉంది. గతంలో ఈ సమయానికి మామిడి చెట్లకు పూత బాగా ఉండేది. ఇప్పటి వరకు ఆశించిన మేర పూత లేదు. తేమశాత ఎక్కువ కవడామో లేక వాతావరణ ప్రభావమో తెలియదు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టాను. పంట రాకపోతే ప్రభుత్వం అదుకోవాలి.

**- కోల శంకర్, మామిడి రైతు,రామాజీపేట గ్రామం**

### దిగుబడిపై ప్రభవం

నేను సుమారు 7 ఎకరాల తోటలను సాగు చేస్తున్నాను. దీనికితోడు మందుల పిచికారీ తదితర వాటి కోసం 5 వేలకు పైగా ఖర్చు చేశాను. సాధారణంగా ఈ సమయానికి పూత వచ్చి ఉండాలి. ఆలస్యం కావడంతో దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంది.-

**సురతాని మల్లారెడ్డి, మామిడి తోటల రైతు**

### మామిడిలో పూతరాకపోతే ఇలా చేయాలి

పలు ప్రాంతాల్లో మామిడిలో పూత రావడం ఆలస్యమ్మవుతోంది. పూత రాని పక్షంలో 13-0-45 రసాయన ఎరువు 10 గ్రాములు, 3 గ్రాముల సల్ఫర్, 1.6 ఎంఎల్ మోనోక్రోటోపాస్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. దీంతో పాటు పూత రానితోటల్లో పొగపెట్టాలి. ఇలా చేయడం ద్వారా పూత వచ్చే అవకాశం ఉంది. మరో 10-15 రోజుల్లో అన్ని ప్రాంతాల్లోని అన్ని తోటల్లో పూత వచ్చే అవకాశం ఉంది. పూత వచ్చిన తర్వాత చెట్లకు ఎరువులు వేసి తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. పూత వచ్చిన తోటల్లో చీడపీడల యాజమాన్యంలో భాగంగా సాఫ్-2 జిఎం, క్లోరోఫైరిఫాస్ 2 ఎంఎల్, బోరాన్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పచ్చి పూత ఉన్నట్లైతే ఇమిడాక్లోఫ్రిడ్ 0.3 గ్రాములు, హెక్షాకొనజోల్ 1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాల్సి ఉంటుంది.

**జిల్లా ఉద్యానవాన అధికారి**

---



### చిన్నజీయర్ స్వామిజి చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరణ

ఆమనగల్ జనవరి 18 వార్త మిర్రర్ : వందేమాతరం ఫౌండేషన్ మరియు శృతిలయ కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో 8 జిల్లాలలో జరగబోయే 30 వేసవి శిక్షణ శిబిరాల కరపత్రాలను శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామీజీ చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ డైరెక్టర్ దార్ల చిత్తరంజన్ దాస్ , అకాడమీ జనరల్ సెక్రెటరీ వనం విజయ్ కుమార్ ,జోనల్ ఇన్చార్జెస్ శ్రీరామ్, జంగయ్య , రాజేష్, ఆదిత్య,తదితరులు పాల్గొన్నారు



## వనస్థలిపురంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు

### తెలుగు తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహా నాయకుడు

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు

ఎల్బీనగర్, 18 జనవరి : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మన తెలుగువారి ఆత్మగౌరవం ఆరాధ్య దైవమని, తెలుగు వారికి ఈ దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఒక గుర్తింపు తెచ్చిన మహా వ్యక్తి అని హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు తెలిపారు. నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్బంగా శనివారం వనస్థలిపురం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద గల నందమూరి తారక రామారావు విగ్రహాన్ని గజ మాలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా తెలుగువారి ఆత్మగౌరవం కోసం చాటి చెప్పిన మహా వ్యక్తి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ, కమ్మ సంఘ సభ్యులు కర్నాటి కృష్ణమూర్తి, నూతి శ్రీనివాస్, ఉప్పలపాటి బాబు , మకుటం సదాశివుడు, స్వర్ణ మాధవి, పద్మా రెడ్డి, బీజేవైఎం రెడ్డి , గాడిపర్తి గోవర్ధన్, నర్సయ్య , అనిల్ , సురేంద్ర ,సుధాకర్, శ్రీను, విష్ణు, సుధీర్, మాధవరావు, ఎన్టీఆర్ అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



### బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 18 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగు జాతి ఉన్నంతవరకు తరతరాలుగా గుర్తిండిపోయే మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జగిత్యాల నియోజకవర్గం హడ్ హాక్ కమిటీ సభ్యులు సోమనారాయణ రెడ్డి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల తెలుగుదేశం పార్టీ జెండా వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బ్రతకడానికి రాజకీయాల్లోకి రావద్దు- బ్రతుకులను మార్చడానికి రాజకీయాల్లోకి రండి" ఎందు కంటే రాజకీయం ఉద్యోగం కాదు ఒక సామాజిక బాధ్యత అని నినదించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. మరణం లేని మహానేత యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన మహానేత, తాలూకా వ్యవస్థను రద్దు చేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజల వద్దకు పరిపాలన తీసుకువచ్చి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అందించిన గొప్ప రాజకీయవాది ఎన్టీఆర్ అన్నారు. మోర గణేష్, నామని లక్ష్మీ నర్సయ్య, ఎండి సాహెబ్ హుస్సేన్, కల్లెద రాజరెడ్డి, నాయిని రాజేందర్ గౌడ్, వద్లకొండ నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



### కురుమ కులం ను కురుబగా పెరు మార్పు చెయ్యాలని బీసీ కమిషన్ చైర్మన్ కోరిన కురుమ సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ గారికి మరియు బీసీ కమిషన్ నెంబర్ రాపోలు జయప్రకాష్ గారికి కురుమ పేరు మార్పు గురించి వినతిపత్రం సమర్పించడం జరిగింది.. తెలంగాణ సమాజంలో కురుమలు అత్యంత జనాభా కలిగి 50, 60 సంవత్సరాలుగా, సామాజికంగా, ఆర్థికంగా, రాజాకీయంగా ఎలాంటి గుర్తింపు లేకుండా, ఎలాంటి హాక్కులు లేకుండా దినదినం గండంగా, నక్కి బక్కి చస్తున్న, వంశపారంపర్యంగా వస్తున్న సంప్రదాయ గొర్రేమేకల పెంపకం వృత్తి దారులైన కురుమలను, ఈ కురుమ సామాజిక వర్గానికి సరైన విద్య విధానం లేకపోవడం వలన మాది పలాన కులం అన్న కానీ పట్టించుకోకపోవడం వల్ల ఒకొక్క జిల్లాలో ఇంకొక రకంగా పిలువడం వల్ల చాలా నష్టపోయారు కావున రాష్ట్ర కురుమ ప్రజల శ్రేయస్సు కోసం, ఒక పేను మార్పు వచ్చి, ఈ కురుమ గొర్రేమేకల పెంపకం వృత్తి దారులకు చీకటి రోజులు పోయి వేలుగు నింపే దిశగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ నిరంజన్ గారికి మా కురుమ లను కురుమలు కాకుండా కురుబ/కురువలుగా మార్పు చేసి గుర్తించాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు కోశిక శ్రీనివాస్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాడి రమేష్ కురుమ, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు దయ్యాల శ్రీనివాస్ కురుమ, రాష్ట్ర నాయకులు గనం నరసింహ కురుమ, వ్యవస్థాపక అధ్యక్షులు ముత్త సంపత్ కురుమ పాల్గొన్నారు. మన కురుమల వినతిపత్రాన్ని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మరియు బీసీ కమిషన్ నెంబర్ రాపోలు జయప్రకాష్ గారు సానుకూలంగా స్పందించి మీకు వేంటనే తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది..వారికి కృతజ్ఞతలు తెలియజేశారు



### విద్యార్థులకు ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్ (ఈఎల్ టిఎ) పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 18 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలూరు లో చదువుతున్న 10 వ, తరగతి విద్యార్థులకు ఆలూరు మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి సురేందర్ శనివారం రోజు వారి స్వంత ఖర్చులతో ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్ (ఈఎల్ టిఎ )అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదించారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు పాఠశాల ఇంచార్జ్ బి.లక్ష్మయ్య, ఏ. శంకరయ, ఎం.వినోద్, ఎం. నరహరి, కే.మల్లేష్ పాల్గొనడం జరిగింది.





### పలువురు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి జిల్లా భువనగిరి మండలం, తాజ్ పూర్ గ్రామంలో ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందిన పలువురు కుటుంబాలకు, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి నివాసాలకు వెళ్లి కుటుంబాలను పరామర్శించి, ప్రతి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, ఓరుగంటి నరసింహ గౌడ్ కుటుంబానికి 5000/వేల రూపాయలు, కోట ఎల్లయ్య కుటుంబానికి 5000/వేల రూపాయలు, షేక్ మున్నాబి కుటుంబానికి 5000/వేల రూపాయలు అందజేసి అండగా ఉంటాను అధైర్య పడద్దని హామీ ఇచ్చారు, ఆర్థిక సహాయం అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్న వరిగంటి రమేష్ గౌడ్, గంజి సందీప్, పండుగ కిరణ్, బొమ్మరపు బాలరాజ్, షేక్ యాపు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమాల ఉపాధ్యాయుడు పన్నాల గోపాల్‌రెడ్డిని గెలిపిద్దాం

మిర్యాలగూడ, జనవరి18:-( వార్త మిర్రర్) : జీవితమంతా విలువల కోసం నిలబడిన నిజాయితీ కలిగిన ఉద్యమాల ఉపాధ్యాయుడు పన్నాల గోపాల్ రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అధ్యాపక ఉపాధ్యాయులను నల్లగొండ జిల్లా జేఏసీ నాయకులు డాక్టర్ తోట నరసింహాచారి కోరినారు. నల్గొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఆదివారం ప్రచార కర పత్రము ఆవిష్కరిస్తూ మాట్లాడుతూ ఉపాధ్యాయులారా తస్మాత్ జాగ్రత్త కాసుల కాశపడితే గోస పడుతారు తీయటి మాటలు నమ్మకండి పోటీలో ఉన్నవారు గతంలో ఏం వెలగ బెట్టారు ఆలోచించి ఓటు వేయ వలసిందిగా కోరుతున్నాను. టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉపాధ్యాయ ఉద్యమ నేత గోపాల్ రెడ్డి నీ ఆశీర్వదించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఈచ్ వన్ టీచ్ టెన్, మౌత్ టు మౌత్ ప్రచారం చేసి విజేతగా గెలిపించండి అన్నారు. పన్నాల గౌపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలన్నీటితో పాటు ప్రధానంగా పక్క రాష్ట్రము ఆంధ్రప్రదేశ్లో స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షనర్లకు వర్తింపజేసినది అదేవిధంగా తెలంగాణలోని స్పెషల్ టీచర్లకు వర్తింపజేసి పెన్షన్కు వర్తింపజేయాలని ప్రధాన డిమాండ్ తో ముందుకు వెళుతున్నాం. ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే, ఎంపీలకు ఐదు సంవత్సరములు పనిచేస్తే పెన్షన్ ఇస్తున్నారు కానీ పోటీ పరీక్షలో నెగ్గి 30 సంవత్సరములు పైగా ప్రభుత్వములో సేవ చేసిన అధ్యాపక, ఉపాధ్యాయులకు పెన్షన్ ఇవ్వకపోవడం విచారకరం. ఉపాధ్యాయులకు కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ తొ మరియు ఉద్యోగ విరమణ పొందిన ఒక్కొక్కరికి రావలసిన గ్రాటివిటీ ,వేతనం నుంచి నెల నెల దాచుకున్న



జిపిఎఫ్ డబ్బులు, జి ఎల్ ఐ ,సరెండర్ లీవ్ లకు సంబంధించి రావలసిన మొత్తం డబ్బులను మరియు ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు మొదలగు అనేక డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఉద్దేశం తో పోటీ చేయడం జరుగుతుంది కావున అధ్యాపక , ఉపాధ్యాయులు ఆదరించి గెలిపిస్తారని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరావు, దూదిపాల భాస్కర్ రెడ్డి, ఎన్ జయ వెంకటనారాయణ, బి గోపాల్ రెడ్డి, కె వెంకట రెడ్డి ,నాయుడు , ఎం యాదయ్య ,దాడి భాస్కర్ రెడ్డి, బి పాండరీ, వి వెంకటరెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలుదారులకు 'పసిడి' షాక్



పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. వరుసగా ఐదో సెషన్‌లో ధరలు పెరిగాయి. సోమవారం మార్కెట్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ రూ.100 పెరిగి.. తులానికి రూ.80,660కి చేరింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో బంగారం ధర రూ.1,660 వరకు వరకు పెరిగింది. ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో రూపాయి బలహీనపడింది. దాంతో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రష్యాపై విధించి కొత్త ఆంక్షల కారణంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దాంతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి పెరిగాయి. అలాగే, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో చాలామంది మంది బంగారంపై పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు. దీనికి తోడు వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండడంతో బంగారం ధర విపరీతంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.73,550కి చేరింది. 24 క్యారెట్ల పసిడి రూ.80,220 మార్క్‌ని దాటింది. చెన్నైలో 22 క్యారెట్స్ పసిడి రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్స్ బంగారం రూ.80,070కి చేరింది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.80,070కి పెరిగింది. ఇక వెండి ధర సైతం భారీగా పెరిగింది. రూ.వెయ్యి పెరిగి.. కిలోకు రూ.1.02లక్షలు పలుకుతున్నది.



# నాలుగు రోజుల్లో రూ.24.69 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద హుష్‌కాకి..!

దేశీయ స్టాక్ మార్కెట్లు నాలుగు రోజులుగా 'బేర్'మంటున్నాయి. నాలుగు సెషన్లలో ఇన్వెస్టర్లు రూ.24.69 లక్షల కోట్ల సంపద కోల్పోయారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, నిరంతరం విదేశీ నిధుల ఉపసంహరణతోపాటు ఉద్యోగాల కల్పన మెరుగుదలతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గింపు అవకాశాలు సన్నగిల్లాయి. మరోవైపు, ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ గత రెండేండ్లలో తొలిసారి జీవిత కాల కనిష్టానికి పతనమైంది. ఫలితంగా ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలహీన పడింది. దీంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ గత శుక్రవారం.. 1048.90 పాయింట్ల నష్టంతో 76,330.01 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.24,69,243.3కోట్లు కోల్పోయి రూ.4,17,05,906.74 కోట్ల వద్ద నిలిచింది. అంతే కాదు శుక్రవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.82 లక్షల కోట్ల డాలర్ల దిగువకు పతనమైంది. సోమవారం ఇన్వెస్టర్లు రూ.12.61 లక్షల కోట్లు కోల్పోయారు. సెగెటివ్ సెంటిమెంట్ నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఈ నెలలో రూ.20 వేల కోట్ల విలువ గల పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. రష్యా ముడి చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ 1.43 శాతం పుంజుకుని 80.90 డాలర్ల వద్ద ట్రేడయింది. బీఎస్ఈలో 3562 షేర్లు నష్టపోగా, 555 స్టాక్స్ లాభ పడ్డాయి. మరో 131 స్టాక్స్ యథాతథంగా కొనసాగాయి.



# ప్రపంచంలో తొలి సీఎన్‌జీ స్కూటర్

న్యూఢిల్లీ, జనవరి 18: ప్రపంచంలో తొలి సీఎన్జీ స్కూటర్ అందుబాటులోకి రాబోతున్నది. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టీవీఎస్..జూపిటర్ సీఎన్జీ మాడల్‌ను ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించింది. జూపిటర్ 125 సీఎన్జీ పేరుతో పిలవబడే ఈ స్కూటర్ కిలో సీఎన్జీకి 84 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. సీఎన్జీ ట్యాంక్‌తోపాటు రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంక్‌తో ఈ స్కూటర్‌ను తీర్చిదిద్దింది. 124.8 సీసీ సామర్థ్యంతో రూపొందించిన ఈ స్కూటర్ గంటకు 80 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. ఈ దశాబ్ది చివరికల్లా భారత్ మొబిలిటీ పరిశ్రమ రెట్టింపు అవుతుందని గూగుల్, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) సంయుక్త నివేదికలో తెలిపింది. 2030 నాటికి భారత ఆటోమొబైల్ పరిశ్రమ పరిమాణం 600 బిలియన్ డాలర్లు దాటుతుందని తెలిపింది. ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో శనివారం గూగుల్, బీసీజీ కలిసి ఈ నివేదిక విడుదల చేశాయి. క్రమంగా ఎలక్ట్రిక్ వాహనాలకు గిరాకీ పెరుగుతున్నదని ఈ నివేదిక సారాంశం. ప్రతి ముగ్గురిలో ఒకరు ఎలక్ట్రిక్ కారు, ఎలక్ట్రిక్ టూ వీలర్ కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ, సాఫిస్టికేటెడ్ ఎలక్ట్రిక్ కార్లకు ప్రాధాన్యం పెరుగుతున్నది. ఇక ఎలక్ట్రిక్ టూ వీలర్స్ కొనుగోలు దారులు కంఫర్టబుల్, అఫార్టబిలిటీ, ప్రాక్టికాలిటీపై దృష్టి కేంద్రీకరించారు. మరోవైపు మహిళల్లో 50 శాతం మంది ఈవీ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. 38 శాతం మంది ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ) కార్లకు ప్రాధాన్యం ఇస్తున్నారని గూగుల్-బీసీజీ నివేదిక తెలిపింది. ఎలక్ట్రిక్ మొబిలిటీ, షేర్డ్ మొబిలిటీ, కనెక్టెడ్ మొబిలిటీ సంయుక్తంగా 100 బిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు.




# ఈపీఎఫ్ సేవలు సరళతరం

## ఇక సులభంగా ఆన్‌లైన్‌లో ఉద్యోగుల వ్యక్తిగత వివరాలను సవరించుకునే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 18: పీఎఫ్ చందాదారులకు ఉద్యోగ భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్‌వో శుభవార్తను అందించింది. పీఎఫ్ చందాదారులు తమ పేర్లను, పుట్టిన తేదీ తదితర వివరాలను మార్చుకోవడాన్ని మరింత సులభతరం చేసింది. ఇకపై యజమాని, ఈపీఎఫ్‌వో ఆమోదం అవసరం లేకుండానే ఆన్‌లైన్‌లో సులువుగా మార్చుకునే వీలు కల్పించింది. ఈ-కేవైసీ పూర్తి చేసిన ఈపీఎఫ్ ఖాతాలను యజమాని జోక్యం లేకుండానే ట్రాన్స్‌ఫర్ చేసుకునే మరో సదుపాయాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన సేవలను కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయా ప్రారంభించారు. ఈపీఎఫ్‌వో చందాదారులకు సంబంధించి వ్యక్తిగత వివరాలు పేరు, పుట్టిన తేదీ, తండ్రి/తల్లి పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగంలో చేరిన తేదీ, ఉద్యోగం వీడిన తేదీ వంటి వివరాలు ఇక నుంచి సులభంగా మార్చుకోవచ్చును. 2017 అక్టోబర్ 1 తర్వాత జారీ అయిన ఈపీఎఫ్‌వో చందాదారులు ఈ కొత్త సదుపాయాన్ని వినియోగించుకోవచ్చును. ఇందుకోసం ఎలాంటి డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేదు. అలాగే అంతకుముందు ఉన్న చందాదారులు ఈపీఎఫ్ ఆమోదం అవసరం లేకుండానే యాజమాన్యమే అవసరమైన మార్పులు చేసుకునే పెసులుబాటు ఉన్నది. ఇందుకు అవసరమైన డాక్యుమెంట్లను కూడా తగ్గించినట్లు పేర్కొంది. ఈపీఎఫ్‌వో చందాదారుల్లో 27 శాతం మంది ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటిని సులభతరంగా వ్యక్తిగత వివరాలు సవరించుకోవాలనే ఉద్దేశంతో ఈ నూతన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మాండవీయా తెలిపారు. ఉద్యోగులు తమ పనిభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ఈ సమయంలోనూ ఈపీఎఫ్‌లో మార్పులు చేయడానికి ఆఫీసుల చుట్టు తిరగాల్సి వస్తున్నదని, ఈ భారం నుంచి తగ్గించాలని వచ్చిన విజ్ఞప్తులతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. మరోవైపు, ఆధార్‌తో లింక్ చేయని పీఎఫ్ ఖాతాల్లో మార్పులు చేయాలంటే డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8 లక్షలకు పైగా రిక్వెస్ట్‌లు వచ్చాయని, వీటిలో 40 శాతం సమస్యలను ఐదు రోజుల్లో పరిశీలించగా, 47 శాతం రిక్వెస్ట్‌లు 10 రోజుల్లో పూర్తైనట్లు తెలిపారు. ఈ తాజా నిర్ణయంతో 45 శాతం మందికి తక్షణమే ఊరట లభించనుండగా, మరో 50 శాతం కరెక్షన్లు యజమాని దగ్గర పరిష్కారం కానున్నాయి.





# మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన పలువురు నేతలు

మిర్యాలగూడ జనవరి 18:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో మాజీ సిఎం కీశే నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆర్టీసీ బస్టాండు ముందున్న ఎన్టీఆర్ విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన మహనీయులు అని ఆయన అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, నాయకులు పాతూరి ప్రసాద్, వి.చలపతిరావు, కట్టెబోయిన రామలింగయ్య, ఉబ్బపల్లి కాశయ్య, చౌగానీ వెంకన్న, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఏఐజీ హాస్పిటల్స్ 800 కోట్ల పెట్టుబడి

## హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్న సంస్థ

హైదరాబాద్, జనవరి 11: ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ ఏఐజీ హాస్పిటల్స్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. రూ.800 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం ప్రొటాన్ బీమ్ థెరపీ సిస్టాన్ని కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఆంకాలజీ సెంటర్లలో ఇది మూడోది కావడం విశేషం. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇది తొలుతది. క్యాన్సర్ అడ్వాన్స్ థెరపీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏఐజీ..ఐబీఏ నుండి అధునాతన ప్రొటాన్ బీమ్ థెరపీలో క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఇందుకోసం బెల్జియం కేంద్రంగా కార్యకలాపాలు అందిస్తున్న ఐబీఏతో జట్టుకట్టింది. ప్రొటాన్ బీమ్ థెరపీ అనేది రేడియోషన్ థెరపీలో అత్యంత ఖచ్చితమైన సమాచారం ఇవ్వనున్నది. ఇది అసాధారణమైన ఖచ్చితత్వంతో కణితులను లక్ష్యంగా చేసుకొని వైద్య సేవలు అందిస్తుంది. అలాగే చుట్టుపక్కలవున్న ఆరోగ్యకరమైన కణజాలాలకు హానిని గణనీయంగా తగ్గించడం ఈ థెరపీ ప్రత్యేకత. హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ కాంయపస్‌లోనే నెలకొల్పుతున్న ఈ సెంటర్ 300 పడకల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆంకాలజీ సెంటర్ త్వరలో అందుబాటులోకి రాబోతున్నది.

# దూసుకుపోతున్న ఎల్‌ఐసీ

## 2024లో 15 శాతం వృద్ధిని సాధించిన సంస్థ

న్యూఢిల్లీ, జనవరి 11: ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) దూసుకుపోతున్నది. ప్రైవేట్ బీమా సంస్థల నుంచి పోటీ తీవ్రతరమైనప్పటికీ అధిక వృద్ధిని సాధిస్తున్నది. 2024 సంవత్సరంలో నూతన బిజినెస్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 14.64 శాతం వృద్ధిని సాధించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ విషయాన్ని వెల్లడించింది. బీమా రంగ ఇండస్ట్రీ 14.41 శాతం వృద్ధిని సాధించగా, ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు 14.55 శాతం వృద్ధి కనబరిచాయి. గడిచిన 12 నెలల్లో ఎల్ఐసీ రూ.2,33, 073.36 కోట్ల ప్రీమియం వసూళ్లు జరపగా, క్రితం ఏడాదిలో రూ.2,03,303 కోట్లుగా ఉన్నాయి. మొత్తంమీద లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ రూ.4,02,773.18 కోట్ల మేర ప్రీమియం కలెక్షన్లు జరిపాయి. దీంట్లో ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు రూ.1,69,699.83 కోట్ల మేర ప్రీమియం వసూళ్లు చేశాయి. 2023లో వసూలు చేసిన రూ.1,48,323.21 కోట్లతో పోలిస్తే 14.41 శాతం అధికమని పేర్కొంది. దీంట్లో ఇండివిజ్యూవల్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 4.92 శాతం వృద్ధిని సాధించింది. రూ.58, 486.69 కోట్ల నుంచి రూ.61,365.75 కోట్లకు పెరిగాయి. గడిచిన సంవత్సరంలో ఎల్ఐసీ 1.96 కోట్ల పాలసీలు, స్కీంలను జారీ చేసింది. అంతక్రితం ఏడాది విక్రయించిన 2.01 కోట్ల పాలసీలతో పోలిస్తే 2.72 శాతం తగ్గాయి. కొటక్ బ్యాంక్ లాభం 4,701 కోట్లు ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సేవల సంస్థ కొటక్ మహీంద్రా బ్యాంక్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,701 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం ఆర్జించింది.

# కొటక్ బ్యాంక్ లాభం 4,701 కోట్లు

ముంబై, జనవరి 18: ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సేవల సంస్థ కొటక్ మహీం ద్రా బ్యాంక్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,701 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,265 కోట్ల లాభంతో పోలిస్తే 10.22 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.14,096 కోట్ల నుంచి రూ.16,050 కోట్లకు చేరుకున్నట్లు, అలాగే నిర్వహణ ఖర్చులు కూడా రూ.9,530 కోట్ల నుంచి రూ.10,869 కోట్లకు ఎగబాకాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ స్వల్పంగా పెరిగి 1.49 శాతం నుంచి 1.50 శాతానికి చేరుకున్నాయి. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.794 కోట్ల నిధులను వెచ్చించింది. క్రితం ఏడాది కేటాయించిన రూ.660 కోట్లతో పోలిస్తే భారీగా పెరిగాయి.

